# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 14 అక్టోబరు, 2024 | పేజీలు :3


## ఉడిపి హోటల్ ఇడ్లీలో జెర్రీ



వివరాలు మెయిన్‌లో

# నాణ్యతలేని రేషన్ బియ్యం

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పేద,మధ్య తరగతి ప్రజలు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ ;** సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. అయితే ప్రధానంగా పేద,మధ్య తరగతి ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యంలో తప్ప, తాలు, దుమ్ముతో, నూకలతో నాణ్యత లేకుండా రేషన్ బియ్యం తినడానికి విలు లేకుండా ఉంటున్నాయని గత కొన్నీ నెలల నుంచి ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించాలనే సంకల్పాన్ని జగిత్యాల జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు నిరుకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నాణ్యత లేని రేషన్ బియ్యం ఇయ్యకున్నది నయం :** జగిత్యాల మండలంలో గత కొన్నీ నెలలుగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో తప్ప, తాలు, దుమ్ము, నూకలతో రేషన్ బియ్యం నాణ్యత లేకుండా తినడానికి వీలులేకుండా రేషన్ బియ్యం ఉంటున్నాయని మహిళలు తెలిపారు. ఇంత ఘోరంగా తినే బియ్యం ఉంటే పేద,మధ్య ప్రజలు ఎలా తింటారు అని జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదో ఒక బస్తాలో బియ్యం నాణ్యతగా లేవంటే సరిపెట్టుకుంటాం కానీ, ప్రతి నెలలో రేషన్ బియ్యం నాణ్యత లేకుండా ఇస్తున్నారని రేషన్ షాపు వాళ్ళను అడిగితే పై అధికారులు పంపిస్తున్నారు మేము పంపిణీ చేస్తున్నాం అని సమాధానం చెప్తున్నారు అని పేద,మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రైస్ మిల్ నుంచి వచ్చే బియ్యం ఒక్కో రకంగా నాణ్యత లేకుండా తినడానికి విలు లేకుండా అధ్వానంగా ఉంటున్నాయని పేద,మధ్య తరగతి మహిళలు విమర్శిస్తున్నారు. రైస్ మిల్లర్ల నుంచి బియ్యం వస్తున్నాయా అని మాత్రమే జగిత్యాల ఉన్నతాధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ రైస్ మిల్ నుంచి వచ్చే బియ్యం నాణ్యతగా ఉంటున్నయా లేదా అని జగిత్యాల ఉన్నతాధికారులు అరా తీయడంలో విఫలమయ్యారని స్పష్టంగా తెలుస్తుందని పలువురు అంటున్నారు. ఇకనైనా జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతధికారులు స్పందించి పేద,మధ్య తరగతి ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంలో ఎలాంటి కల్తీ లేకుండా ఉండేలా చూసి పేద ప్రజలు కడుపునిండా రేషన్ బియ్యంతొ తినేలా చూడాలని పేద,మధ్య ప్రజలు కోరుతున్నారు.






**జగిత్యాల జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఎస్. జితేందర్ రెడ్డి వివరణ :** జగిత్యాల మండలంలో గత కొన్నీ నెలలుగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో తప్ప, తాలు, దుమ్ము, నూకలతో రేషన్ బియ్యం నాణ్యత లేకుండా తినడానికి వీలులేకుండా రేషన్ బియ్యం ఉంటున్నాయని పేద, మధ్య తరగతి మహిళలు చెప్తున్నారు అని ప్రజాపక్షం జాతీయ దినపత్రిక రిపోర్టర్ జగిత్యాల జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఎస్.జితేందర్ రెడ్డి వివరణ అడగగా వారికి దిని గురించి తెలియనట్టుగా చూసీన తరువాత ధృవీకరిస్తాను అని తెలపడంపై పలు అనుమానాలువ్యక్తంఅవుతున్నాయి.

---

## పట్టపగలు వీధి దీపాలు
# ఆపేదెవరు ...



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**పట్టపగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ లో కిడ్స్ క్యాంపస్ పాఠశాల లైన్లో స్తంభాలకు వెలుగుతున్నాయి రోడ్ నుండి ఎఎన్ రెడ్డి కాలనీ వరకు పట్ట పగలు వీధి దీపాలు వెలుగుతుండడం గమనార్హంగా మారింది స్థానికలు చూసి వాపోతున్నారు.ఉచితంగా కరెంటు ఇస్తున్నాం అని చెప్పిన ప్రభుత్వం మధ్యాహ్నం వేళలో కూడా కరెంటు వృధా చేస్తున్న స్తంభాలకు వెలుగుతున్న కూడా అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు.ఇంకనైనా అధికారులు చొర్వ తీసుకొని మధ్యాహ్నం వేళలో వీధి దీపాలను వెలుగకుండా చూసుకోవాలని అలాగే రాత్రి వేళల్లో అన్ని స్తంభాలకు వీధి లైట్లు వెలిగేటట్టు చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

---

## కాలకృత్యాలకు వెళ్లి
# చెరువులో పడి ఒకరి మృతి..



**ప్రజాపక్షం/తానూర్ :**మండలంలోని దాంగేపల్లి చెరువులో శనివారం కాలకృత్యాలకు వెళ్లిన వాగ్మామరే సాహెబ్రావ్,చెరువులో కాలుజారి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్ఐ రమేష్ తెలిపిన ప్రకారం..మండల కేంద్రంనికి చెందిన మృతుడు తన భార్యతో శనివారం దాంగేపల్లిలో ఉన్న భీముని మందిరానికి వెళ్లాడు,మృతుడు మధ్యాహ్నం కాళ్లకుత్యాలకు చెరువుకు వెళ్ళగా ఎంతసేపటికి తిరిగి రాలేదు.దీంతో అనుమానం వచ్చిన భార్య అక్కడికి వచ్చి చూడగా సాహెబ్ రావ్,నీటిపై తేలుతూ ఆమెకు కనిపించాడు.వెంటనే పలువురి సాయంతో చెరువుల నుండి బయటికి తీసి చూడగా అప్పటికి అయినా మృతి చెందాడు.ఈ మేరకు మృత్యుని భార్య కల్పన బాయి,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

---

## తుంగభద్ర దుర్గామాత నిమజ్జనం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**అలంపూర్ జోగులాంబ దేవి తుంగభద్ర నదిలో నిమజ్జనానికి దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి భవాని యూత్ అసోసియేషన్ పెద్ద ఎత్తున ఊరేగింపును నిర్వహించారు.22 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించగా భక్తులు హారతులు పట్టారు.చిన్నారులు దాండియా ఆటలు ఆడుతూ కోలలతో పాడుతూ నృత్యం చేశారు.దుర్గామాతను గ్రామం మొత్తం దర్శించుకున్నారు.అనంతరం దుర్గాభవాని సేవాసమితి నిమజ్జనం కోసం మాత భక్తులు తరిలివెళ్ళారు.

## డిఎస్‌సి అభ్యర్థికి గ్రామస్తుల సన్మానం



**ప్రజాపక్షం/మాక్లూర్;**మాక్లూర్ మం డలం చిక్లి గ్రామస్తులు ఇటీవల ప్రకటించిన డిఎస్‌సి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సంపాదించి టీచర్ ఉద్యోగం పొందిన ఒరికే నాగరాణి, నిఖిల్ వారికి కుటుంబ సభ్యులను గ్రామస్తులుఘనంగా సన్మానించారు. గ్రామంలో మరింత మ ంది ఆదర్శంగా తీసుకొని మరిన్ని ఉ ద్యోగాలు సంపాదించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఒరికే భూమన్న, స తీష్, టీచర్ రాజు, పెద్దకాపు రమేస్, ప్ర సాద్ నారాయణ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోలాట ప్రదర్శన



**ప్రజాపక్షం/చందుర్తి :**మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలోనెలకొల్పిన దుర్గామాత అమ్మవారి నిమజ్జనంలో భా గ ంగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన 30 మంది కళాకారులు సోమవారం దుర్గామాత మండపం వద్ద కోలాట ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా కోలాట కళాకారుడు మర్రి(షిరిడి) మల్లేశం మాట్లాడుతూ తాతల కాలం నుండి అనాదిగా వస్తున్న కొలాటాన్ని మండల కేంద్రంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిసారి ప్రదర్శిస్తూ ఉండగా ఈ సారి మండల వ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు.ఈక్రమంలోఇటీవలఆయా గ్రామాలలోని దుర్గామాత మండపాల ని ర్వాహకుల ఆహ్వానం మేరకు మండలంలోని మర్రిగడ్డ,ఎన్గల్ గ్రామాలలో కోలాటాన్ని ప్రదర్శించామన్నారు.అనంతరం చందుర్తి మండల కేంద్రంలోని దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో కోలాటాన్ని ప్రదర్శించారు.ఈకార్యక్రమంలోమర్రిలస్మయ్య, లింగాలశ్రీనివాస్,మేంగనిరవి,మర్రిశివరాజంతదితరకోలాట కళాకారులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దాసరి ఉష



**ప్రజాపక్షం/సుల్తానాబాద్;**సుల్తానాబాద్ మండలం కథంభాపూర్ గ్రామంలో తొ ంటి హరికృష్ణ కుమారుడు శ్రీ మహా రు ద్రాన్ష్ , పుట్టువెంట్రుకల వేడుకలో పాల్గొనీ నూతన వస్త్రాలు కానుకగా ఇచ్చి చిన్నారి మహా రుద్రాన్స్ పెద్దపెల్లి బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సుల్తానాబాద్ టౌన్ యూత్ అధ్యక్షుడు ఎండీ వహీద్ , అముదల అరుణ ,శ్రీధర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## లేబర్ కార్డ్ ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/ముత్తారం;**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిచే జిల్లా కోఆర్డినేటర్ భాస్కరి తిరుపతి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ రోజా, కార్యదర్శి దివ్య మాట్లాడుతూ పోతారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈ వైద్య శిబిరంలో గ్రామంలో లేబర్ కార్డులు కలిగిన సుమారుగా 22 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.లేబర్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా 19 రకాల టెస్టులు చేసి, 50 రకాల ఫలితాలు ఇస్తున్నట్టు తెలిపారు.ఇందులో వైద్య పరీక్షలు చెపిచ్చుకున్న ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖకు చేరుతాయని దానిద్వారా హెల్త్ కార్డ్ ఇస్తారని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ రోజా,మెరుగు రమ్య, బర్ల కుమార్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతులకు సన్మానం



**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామ ఆదర్శ దంపతులైన చిందం పోచయ్య సత్తవ్వలను ఆదివారం ఉదయం శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటి అధ్యక్షులు సిందం చంద్రయ్య మాట్లాడుతూ పోచయ్య దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటూ గ్రామంలో ఉన్న ప్రజలందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. తనకున్న ముగ్గురు కుమార్తెల వివాహాలు చేసి గ్రామంలో ఎలాంటి వివాదాలు లేకుండా సాధారణ జీవనం సాగించిన వ్యక్తి అన్నారు. నిరాడంబర జీవి కష్టజీవి ఎలాంటి వివాదాలకు పోని వ్యక్తి అన్నారు. తన పని తాను చేసుకుంటూ ఎదుటి వారికి సహాయం చేసే గుణం కలిగిన పోచయ్య దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారికి ఆదర్శంగా తీసుకొని ప్రజలు సన్మార్గంలో నడవాలని సూచించారు. వారికి జ్ఞాపికగా వారి చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూ కాపు సంఘం నాయకులు దారి వెంకటేష్, కమల, శ్రీనివాస్, పురం శెట్టి లచ్చయ్య, వేముల నాగేష్, వేముల శంకరయ్య, నీలం శేఖర్, తదితరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరుకున్న దుర్గమ్మ తల్లి..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండల వ్యాప్తంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.అలాగే రాజుర గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు,పూజలు,అర్చనలు,అభిషేకాలు,హోమాలు,అన్నదానాలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కీర్తనలు చేస్తూ నిర్వహించారు అలాగే నిమజ్జనం రోజున అంగరంగ వైభవంగా ఆడపడుచులు ఆరతులతో నృత్యాలతో కోలాటాలతో దుర్గమ్మ పాటలతో సందడి చేశారు.అనంతరం గంగాదేవి ఒడికి పంపి పాడిపంటలు వ్యాపారాలు తదితర అభివృద్ధి పనులు సమృద్ధి చెందాలని ఆయూరారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దుర్గాదేవిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో భూలక్ష్మి వద్ద పూజలు నిర్వహించారు.అనంతరం జమ్మి చెట్ల వద్ద పురోహితులతోచే ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకులను తెంపుకొని ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలిపారు.పాలపిట్ట దర్శనాలను చేసుకున్నా చూసినా అధిక సంఖ్యలో ప్రజలు కనిపించి పండుగ సంబరం మిన్నంటింది. మంటపాల వద్దభక్తులసందోహం , కోలాహలం కనిపించింది.మండల వ్యాప్తంగా దసరా వేడుకల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా దసరా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## శమీ వృక్షాలకు, ఆయుధాలకు పూజలు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ ;**కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో విజయదశమి వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి ఊరూవాడ ముస్తాబై భాజాభజంత్రీలతో శమీ వృక్షానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొనిప్రజలు శమీ వృక్షాలకు, ఆయుధాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లోని మైదానాల్లో రావణ దహనాన్ని చేసి అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సిఐగా ఉద్యోగ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/ బాన్సువాడ ;**బాన్సువాడ రూరల్ సిఐగా ఆదివారం టి.రాజేష్ తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ బదిలీల ప్రక్రియలో భాగంగా విధులు నిర్వహించిన సత్యనారాయణ గౌడ్ బదిలీపై వెళ్లగా హైదరాబాద్ సిఐడి కార్యాలయం నుండి టి.రాజేష్ రూరల్ సిఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తానని, అసాంఘిక కార్యకలాపాలు నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సిఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/బోథ్;**బోథ్ మండలంలోని కౌఠ(బి) గ్రామంలో ఆదివారం నూతన రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంగడి పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇట్టెడి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా మెట్‌పల్లి రాంచందర్ రెడ్డి ఎన్నిక కాగా సభ్యులుగా కళ్ళెం మురళీధర్ రెడ్డి, నోముల నరేష్ రెడ్డి, ఇట్టెడి సాగర్ రెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, రావుల సాయరెడ్డి, బద్దం రాకేష్ రెడ్డి, చింతల పెల్లి నరసింహారెడ్డి, సంగడిరాంరెడ్డిలు ఎన్నికయ్యారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మం డ లం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ని ప్రశాంతి నగర్ లో ఆంజనేయ స్వామి ఆలయ ని ర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి ఆలయం లేకపోవడంతో ప్రశాంత్ నగర్ చెందిన నగరవాసులు ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆలయానికి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కు చెందిన కాలనీవాసులు కంటిపూడి రామకృష్ణ, యు. శ్రీనివాస్, డి. సత్తిబాబు ఎన్ కృష్ణారావు వెంకటేశ్వరరావు, జివిఆర్ రెడ్డి, కే.సందీప్,కుమారస్వామి,తిరుపతి గౌడ్, సదానందంపాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**ప్రజాపక్షం/వీణవంక:**తాటిచెట్టు పై నుంచి పై పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైనప సంఘటన మండలంలోని వల్బాబార్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెస్వామి వృత్తిలో బాగంగా శుక్రవారం ఉదయం తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డారని , దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయని గమనించి తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకెళ్లారని తెలిపారు. స్వామితి నిరుపేద కుటుంబం అయినందున ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 199293 వ సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి జ్ఞానపకాలను గుర్తుచేసుకున్నారు.తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు ప్రతాప సుధాకర్,రఘుపతి రావు,ప్రభాకర్,లింగారెడ్డి,దండి శంకరయ్య లను శాలువాలతో సన్మానించారు.వారి ఆది గురువు దివంగత దేవయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు హరి కృష్ణ తోటి స్నేహితులకు బోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలోపూర్వవిద్యార్థులుమహమ్మద్‌హైమద్,భూమయ్య,ఎడ్ల కిష న్, లింగాల లింగయ్య,రామస్వామి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి సేవలో సిఐ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/చందుర్తి ;** విజయ దశమి వేడుకల్లో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో శ్రీ సీత రామచంద్ర స్వామి పల్లకి ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తోంది. శనివారం దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక సార్గమ్మ మ ం డపం నుండి ప్రారంభం అయిన స్వామి వారి పల్లకి సేవలో చం దుర్తి సిఐ వెంకటేశ్వర్లు పాల్గొని పల్లకి మోశారు.ఏఎస్ఐ బా పు స్వామి వారి పల్లకి మోశారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐఆధ్వర్యంలోతగుచర్యలుతీసుకున్నా రు.

## ఎంఎల్‌సిగా గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటా

### పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి రాపాల రాజు



**ప్రజాపక్షం/జన్నారం:**తనను ఆదరించి ఎంఎల్‌సిగా గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటానని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి, జన్నారం మండల వాసి రాపాల రాజు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటిలో డాక్టరేట్ పొందిన విద్యావేత్త, మధ్య తరగతి కుటుంబానికి చెందిన రాపాల రాజు ప్రస్తుతం సూర్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ జగిత్యాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తూ రాబోయే ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ , మెదక్ జిల్లాల పట్టణ భద్రుల ఎంఎల్‌సి ఎన్నికల బరిలో ఉంటున్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే పట్ట భద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రులందరూ ఆదరించి గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగాల వేటలో నిరుద్యోగులు సర్టిఫికెట్లు చేత పట్టుకొని ఎక్కడికైనా ఎంత దూరమైనా వెళ్లి ప్రయత్నించడం అలా ప్రయత్నించిన ఉద్యోగం రాకపోతే కలిగే బాధ, మనోవేదన అది అనుభవించిన వారికి తెలుస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎందరో నాయకులు ఎంఎల్‌సిగా గెలిచి తమ రాజకీయ భవిష్యత్తు కోసమే పని చేశారు తప్ప నిరుద్యోగుల పట్ల పోరాటం చేసిన నాయకులు ఒక్కరన్న ఉన్నారా ఆలోచించండి అని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎంఎల్‌సిగా గెలిపించడం అని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిరుద్యోగుల కోసం పోరాడుతానని తెలిపారు. ఈ ఎన్నికలలో 2021 కంటే ముందు గ్రాడ్యువేషన్ పూర్తి చేసి ఓటు హక్కు లేని వారు ఈనెల 30వ తేదీ నుండి నెల రోజుల పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఓటు హక్కు పొందాలని కోరారు.

## థార్ విజేత కౌటాల వాసి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:**దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శారద గణేష్ మండలి వద్ద నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో థార్ వాహనానికి లక్కీ డ్రా నిర్వహించారు. విజేతను ఎంపిక చేయడానికి ఆదివారం జిల్లా కంగ్రెస్ కమిటి అధ్యక్షుడు విశ్వప్రసాద్,మాజీజడ్‌పిటిసినాగేశ్వర్‌రావు, మాజి ఎంపిపి బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు చిలువేరు వెంకన్న, గంధం శ్రీనివాస్‌లు హాజరై లక్కీ కూపన్లు తీయగా జిల్లాలోని కౌటాల మండల కేంద్రానికి చెందిన కుదురుపాక సురేష్ (6180) లక్కీ డ్రాలో థార్ వాహన విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురుఆయనకుశుభాకాంక్షలు తెలిపారు.

## జగన్మాత దయ ప్రజలందరిపై ఉండాలి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** జగన్మాత దయ ప్రజలందరిపై ఉండాలని పెద్దపెల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి నాయకురాలు దాసరి ఉష అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రేపల్లి గ్రామం లో పలు (వార్డ్ లో) బస్టాండ్ ఏరియా, బిబిజె కాలని,హనుమాన్ నగర్, అంబేద్కర్ చౌరస్తా వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు అందుకుంటున్న దుర్గాదేవిని దాసరి ఉష దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు దాసరి ఉషను శాలువాలతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం , నాగరాజు, సాయికృష్ణ, శివ,వికాస్, అభిలాష్, బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాదర్ల హరీష్ గౌడ్ అనే యువకుడికి ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా వారిని కరీంనగర్ భద్రకాళి హాస్పిటల్ లో చేర్పించి వైద్య పరీక్షలు పొందుతుండగా వారిని ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య ఆదివారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అనంతరం హరీష్ కు జరిగిన రోడ్డు ప్రమాదం గురించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడ్డ హరీష్ కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సమ్మయ్య కోరారు.వారి వెంటమల్లేష్,ని మ్మతి రమేష్,ప్రశాంత్ తో పాటు తదితరులున్నారు.

## అపర్ణా సోమేశ్వర స్వామి దేవస్థానంలో శమీపూజ వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామలో శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానంలో విజయదశమి పండుగ సంధర్భంగా శమి పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ ఆదర్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిరిసేడు, పాతర్లపల్లి గ్రామాల మద్య ఉన్న అతి పురాతనమైన జమ్మి చెట్టు వద్దకు భక్తులందరూ చేరుకోగా అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ శమి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు జమ్మి చెట్టు ఆకులు అందిస్తూ ఆశీర్వదించారు. దేవా పోటో స్టూడియో ఆద్వర్యంలో హాజరైన భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్, ఆలయ కమిటీ కోశాధికారి మురహరి నరేందర్, కొక్కుల దేవేందర్, లక్ష్మీ పతి, రైతు సమన్వయ సమితి సభ్యుడు ముస్తఫాఖాన్, మాజీ ఎంపిటిసి నేరెళ్ల కుమార స్వామి, వంగ రామకృష్ణ, కురిమికుండ్ల చిరంజీవి, మురహరి పూర్ణచందర్, బుర్ర రాములు, కట్కూరి సురేష్, నహీం పాషా, రమేష్, సంపత్, రాజు, సతీష్, రమేష్, చిరంజీవి, రమేష్, తిరుపతి తదితరులున్నారు.

## దుర్గాదేవి అమ్మవార్ల నిమజ్జన శోభాయాత్ర



**ప్రజాపక్షం/ముత్తారం :**దుర్గాదేవి అమ్మవార్ల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులచే విశేష పూజలందుకున్న దుర్గమ్మ తల్లికి భక్తులు నీరాజనాలు పలికారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్,కేషన పల్లి, ఖమ్మం పల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్ల నవరాత్రుల భాగంగా విశేష పూజలు అందుకున్న దుర్గాదేవి అమ్మవార్ల నిమజ్జనం వేడుకలు వైభవంగా జరిగాయి. దుర్గాదేవి ప్రతిమలతో నిర్వహించిన శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా వేడుకగా సాగింది. మహిళలు, యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. అమ్మా భవానీ, జైమాతాది, జై అంటూ భక్తుల నామస్మరణతో ప్రధాన వీధుల్లో హోరెత్తాయి. ఉత్తర మండల వ్యాప్తంగా కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్ల శోభయాత్ర వైభవంగా నిర్వహించిన అనంతరం గ్రామంలోని చెరువుల్లో, మానేరు వాగులో దుర్గాదేవి అమ్మవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి అమ్మవార్ల ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 68వ ధర్మచక్ర పరివార్తన్ దివస్ వేడుకలు




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**కాగజ్‌నగర్‌లోని చంద్రమణి బుద్ధ విహార్‌లో శనివారం బౌద్ధుల కమిటి ఆధ్వర్యంలో అశోక విజయ దశమి, 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వందన తదనంతరం ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పంచశీల జెండాను ఆవిష్కరించి 22 ప్రతిజ్ఞలు ప్రతీ ఒక్కరు పాటించాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో మాతా రమాబాయి మహిళా మండలి సభ్యులు ఉప్రే కమల, మహత్త సుమిత్రి, రాంటెంకి నందనాయి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం విస్తారు. సమతా సొసైటి సభ్యులు దుర్గం రాంచందర్, అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షులు డోంగ్రె సంతోష్,లహాను,నాడితుకాకాం, తదితరులు పాల్గొన్నారు.

**తానూర్‌లో;**మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం రోజున 68వ ధర్మచక్ర వరివర్తన దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గౌతమ బుద్ధుని,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నిర్వహించారు.అనంతరంమాజీసర్పంచ్‌తాడేవార్ విట్టల్, ఎస్ ఐరమేష్,శివాజీరావ్‌పటేల్,జాదవ్‌మాధవ్‌రావు పటేల్, హెచ్ పుండ్లిక్,పంగి పండరి,ధర్మోడ్ రాములు,జాదవ్ గోవింద్ పటేల్,పంచరంగి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర నాయకులు సూర్యకాంత్ పవార్ మాట్లాడుతూ..1956 అక్టోబర్ 14న విజయదశమి రోజున అంబేద్కర్ 5 లక్షల అనుచరులతో కలిసి నాగపూర్ లోని బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడంతో ప్రతి సంవత్సరం విజయదశమి రోజున దమ్మ చక్ర వరివర్తన దినోత్సవ ఆనవైతిగా వస్తుందని అయన అన్నారు.ఈ రోజున బౌద్ధుపాసప్,ఉపవాసకులు వేడుకలు చేసుకుంటామని భారతీయ బౌద్ధ మాసభసభ పెద్దలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పవార్ భీమ్ రావ్,పవార్ అంబదాస్,బీమా ఆర్మీ నాయకులు,అంబేద్కర్‌సంఘంపెద్దలు,గ్రామపెద్దలు, గ్రామస్తులు,యువకులు,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## నుడా చైర్మన్‌ను సన్మానించిన ఆకుల లలిత



**ప్రజాపక్షం/మాక్లూర్:** మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేందర్ నిజామాబాద్ నుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులైన కేశవేణును పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆకుల లలిత మాట్లాడుతూ ఎన్‌ఎస్‌యుఐ నాయకుడుగా కాంగ్రెస్ నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడుగా ఎన్నో రకాల సేవలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించాడని వారు కొనియాడారు. రేవంత్ సర్కార్ గుర్తించి నుడ చైర్మన్‌గా నియమించారని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వారన్నారు. సంపన్న వర్గాల అభివృద్ధికి తోడ్పాటు చేయడం కోసం రేవంత్ సర్కార్ లక్ష్యంగా తన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. .

## చెడుపై విజయమే దసరా..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట;**చెడుపై మంచిని గెలుపొందటమే దసరా పండుగను జరుపుకుంటామని సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు.శనివారం జరిగిన దసరా పండుగ వేడుకలను అన్ని గ్రామాలలో బంబిచెట్టు గద్దె వద్ద నుండి దుర్గామాతను దర్శించుకున్నారు.మండల ప్రజలు చిన్నపెద్ద తారతమ్యం లేకుండా శుభాకాంక్షలు తెలుపుకుని అలయ్‌బలయ్ చేసుకున్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు అధికారులు,మండల ప్రజలు,మహిళలు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన వినయ్‌రెడ్డి



**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండలంలోని కంటం గ్రామానికి చెందిన పెంట ఇంద్రుడు నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయనను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన నాయకులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**కా॥ గుండా మల్లేషన్న 4వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించినట్లు నాయకులు కంజర భూమయ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఘననివాళులర్పించామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, రాజేశ్వర్, వెంకటేశంగుప్తా, రంజిత్, రాధాకుమార్, నర్సింగరావు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ గుడిలో చోరీ..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలో గాంధీనగర్ రెంకొని వాగు అనుకోని ఉన్న నల్లపోచమ్మ గుడిలో రాత్రి చోరీ చేసిన దొంగలు.ఉదయం పురోహితుడు పూజకు వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండడం చుసిన పురోహితుడు వెంటనే స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అమ్మవారి మీద ఉన్న నగలు పుస్తెలతడు,హారం ఓరిజిన్ బంగారం అనుకోని అర్నమెంట్ నగలను,2తులాల వెండి విగ్రహాలు,ఇత్తడి నవగ్రహాలు,అమ్మవారి చీరెలను దోచుకెళ్లరు దొంగలు,సుమారు 30 వేల రూపాయల విలువ గల వెండి అబరాణాలు ఇత్తడి చెమ్మలు ఉన్నవని తెలిపిన పురోహితుడు విచరణ చేపట్టిన పోలీసులు యంత్రంగం చోరీలకు పాల్పడుతున్నా దొంగలన త్వరలో పట్టుకుంటామని చెప్పిన పోలీస్ సిబ్బంది.